సూర్య
శుక్రవారం24 నవంబర్ 2023 పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# బార్ అండ్ "రెస్టారెంట్" లా బడ్డీ కొట్లులా!

## - మూంగ్‌దాల్...ఊరగాయే! - పట్టని ఎక్సైజ్ అధికారులు




గూడూరు, మేజర్‌న్యూస్ మూంగ్‌దాల్...ఊరగాయే....అక్కడ "ప్రియం" మద్యపాన ప్రియులకు కనిపించే ఆహారం...పేరుకే రెస్టారెంట్‌లు ఇంకేదైనా ఉంటుందని భావిస్తే నిరాశే. బార్‌లలో మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిన రెస్టారెంట్ యజమానులు నామమాత్రపు సౌకర్యాలతో భారీగా దండుకుంటున్న వైనమిది. ప్రభుత్వ మద్యం దుకాణాల వద్ద తాగేందుకు అవకాశం లేకుండా చేసింది. దీనికితోడు అందుబాటులో మద్యం దుకాణాలు శివారు ప్రాంతాలకు తరలించడంతో పట్టణంలో మద్యం కోసం మందు బాబులు తప్పనసరిగా బార్‌లపై ఆదార పడాల్సి వస్తుంది. గూడూరు పట్టణంలో మూడు బార్ అండ్ రెస్టారెంట్‌లు ప్రభుత్వం మంజూరు చేసింది. ప్రభుత్వ నిబంధనల మేరకు బార్ ఆవరణంలోనే అన్ని సౌకర్యాలు (ఆహారం) ఏర్పాటు చేయాల్సి ఉంది. అందుకనుగుణంగా బార్‌లో మద్యం అధిక ధరలకు విక్రయించుకునే వెసులుబాటు ప్రభుత్వం కల్పించింది. అయితే బార్‌లలో బడ్డీ కొట్టుల కన్నా ఘోరంగా వేరు శనగ పప్పులు.. ఊరగాయ... లేస్‌లు.. మూంగ్‌దాల్... బయట దుకాణాల్లోని ఇతర తినుబండారాలతోనే సాగించేస్తున్నారు. దుకాణాల్లో మద్యం ధరల కన్నా బార్‌లలో నిబ్ (క్వార్టర్)..పింట్ (హాఫ్) బాటిల్‌పై బ్రాండ్‌ను అనుసరించి ధరలు 20 నుంచి వంద వరకు ఎక్కువ పెట్టి విక్రయాలు సాగిస్తున్నట్లు మందు బాబులు వాపోతున్నారు. దీనిపై ప్రభుత్వ నియంత్రణ కూడ ఉండదని బార్ యజమానులు సిండికేటై ఇష్టారాజ్యంగా విక్రయాలు చేసుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనికితోడు లూజు విక్రయాలు కూడ ఉండడంతో కల్తీ మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నట్లు మద్యపాన ప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బార్‌లో మొదట తీసుకున్న మద్యం బాగుంటున్నా అక్కడే ఉంటూ ఒక ఔన్స్..రెండు ఔన్సలు ఇలా లూజు తీసుకుంటున్న వారికి తాగిన వారే కదా అన్నట్లు కల్తీ మద్యం సరఫరా చేస్తున్నట్లు

మిగతా 2లో

# ఆత్మకూరులో ముసురుపట్టిన వర్షం-చలిగాలులు విపరీతం

- ఆకాశంమేఘావృతం
- పొగాకురైతుల్లో హర్షం
- వరిరైతుల్లో చిగురిస్తున్న ఆశలు





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణం, మండలంలో మంగళ, బుధ వారాల్లో వర్షం స్వల్పంగా కురువగా గురువారం ఆకాశం బాగా మేఘావృతమై ముసురుపట్టి వర్షం ఓమోస్తరుగా కురుస్తుండడంతో చలిగాలులు విపరీతంగా ఉన్నాయి.మంగళవారం మండలంలో 17.4 మి.మీగా వర్షపాతం నమోదుకాగా బుధవారం 3.2మి.మీలు, గురువారం 8 మి.మీల వర్షపాతం నమోదుకాగా గురువారం పగలు ఓమోస్తరు వర్షం కురిసింది.ఉదయంనుండే ఆకాశం తీవ్రంగా మేఘావృతమై పగలంతా చీకట్లుకమ్ముకొని ఓమోస్తరుగా వర్షంకురిసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ఈనెల26వతేదీనాటికి అల్పపీడనంగా మారనుందని, 28నాటికి ఉత్తర ఈశాన్యదిశగా పయనించి బంగ్లాదేశ్ వైపు పయనిస్తుందని, ఈప్రభావంతో రాష్ట్రంలో 3రోజులపాటు ఓమోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణకేంద్రం పేర్కొంది. ప్రభావంతో ఆత్మకూరుతోసహా డివిజన్‌లోని అన్ని మండలాల్లో కూడా ఓమోస్తరు వర్షం కురుస్తోంది. మరో రెండురోజులుకూడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాస్త్రవేత్తలు పేర్కొంటున్న విషయం విధితమే. ఆత్మకూరు పట్టణంలో ఈవర్షానికి చలి విపరీతంగా ఉండగా దోమలు అధికమయ్యాయి. తీవ్ర వర్షాబావంతో రైతులు తీవ్ర నిరాశతో ఉండడం, వర్షం కురవకపోగా సోమశిల జలాశయంలో కూడా కేవలం 29టిఎంసిన నీరుమాత్రమే ఉండడం, తొలిపంటకు నీరులేకపోగా రెండవ పంటలకు కూడా ప్రశ్నార్ధకంగా ఉండడం, పైతట్టు ప్రాంతాలనుండి సోమశిల జలాశయానికి నీరువచ్చే పరస్థితి లేకపోవడంతో రైతులు తీవ్ర ఆవేదనతో ఉండగా ఈ వర్షం మెట్ట ప్రాంత రైతులకు సంతోషం కలిగించిందని భావిస్తుండగా ప్రధానంగా ఈప్రాంతంలో వర్జీనియా పొగాకు రైతులు మరింతగా హర్షం వ్యక్తం చేస్తూ పొగాకునాట్లకు మంచిఅనువైనఅదునుగా భావిస్తూ సంతోషపడుతున్నారు. వరిరైతుల్లో కూడా ఆశలు చిగురిస్తున్నాయి. పొగాకు నాట్లుకు ఈ వర్షం అనువుగా ఉందని, ట్యాంకులతో నీరుతోలుకునే పరిస్థితి లేకుండా నాట్లు వేసుకోగలుగుతున్నామని, ఈనాట్లు అనుకూలమేకాక వ్యయం తగ్గుతుందని పొగాకు రైతులు చెబుతున్నారు. ఇంకా మరో రెండు రోజులు భారీ వర్షాలు అని వాతావరణ శాస్త్రవేత్తలు

మిగతా 2లో

- అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పని చేద్దాం
- 27వ డివిజన్‌లో 36 లక్షల వేయంతో అభివృద్ధి పనులు
- ఎంపీ, రూరల్ ఇన్చార్జి ఆదాల



# రూరల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

**నెల్లూరు రూరల్, మేజర్ న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని 27వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో గురువారం నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జ్జీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా డివిజన్లోని రిత్విక్ లేఔట్ లో 76 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం జరిగింది. డివిజన్లోని రిత్విక్ లేఔట్ లోని వాటర్ ట్యాంక్ సమీపంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జ్జీ ఆదాల ప్రభాకర్ రెడ్డి నెల్లూరు

మిగతా 2లో

# రూరల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

నగర మేయర్ పొట్లూరు స్రవంతిజయవర్ధన్, మాజీ డిసిసిబి అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి, 27వ డివిజన్ ఇన్చార్జి సన్నపురెడ్డి వెంకటసుబ్బారెడ్డి, నెల్లూరు విజయడైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, సన్నపురెడ్డి పెంచలరెడ్డి, ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, క్లస్టర్ అధ్యక్షులు టీవీఎస్ కమల్ తదితరులతో కలిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి మొదటి స్థానంలో నిలబెడతామన్నారు. ప్రస్తుతం 76 లక్షల రూపాయల నిధులతో డివిజన్లో పార్కులు, రోడ్లు నిర్మాణాలకు సంబంధించి శంకుస్థాపన చేయడం జరిగిందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. గతంలో కొన్ని రోడ్లకు నిధులు మంజూరు చేసి పనులు కూడా పూర్తి చేయడం జరిగిందని ఎంపీ ఆదాల తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. గత ప్రభుత్వాల కంటే నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనేక ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలుపరిస్తూ పేద మధ్యతరగతి ప్రజల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్నారని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలే కాకుండా పాఠశాలలను చక్కగా తీర్చిదిద్ది కార్పొరేటర్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలను రూపొందించి పిల్లలకు అవసరమైన మంచి విద్య, యూనిఫామ్, ఆహ్లాదకరమైన వాతావరణం, పుస్తకాలు, బెల్స్, షూస్ తదితర వస్తువులతో పాటు మంచి నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు గట్టి పునాదులు వేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలని ఈ సందర్భంగా ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రజలకు సూచించారు. మహిళల ఖాతాలో నేరుగా ప్రభుత్వ పథకాల సంబంధించిన నగదు జమ చేయడం వంటి కార్యక్రమాలను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేవలం సంక్షేమ కార్యక్రమాల చేస్తున్నారు అభివృద్ధి జరగడం లేదు అని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలలో ఏమాత్రం వాస్తవం లేదని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ప్రజలకు అది చేస్తాం ఇది చేస్తామని ప్రగల్బాలు పలకడం తప్ప ప్రజల అభివృద్ధికి చేసింది ఏమీ లేదని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఎద్దేవా చేశారు. భారతదేశంలో ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు పరిచిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది ఒక జగన్ మోహన్ రెడ్డి మాత్రమేనని ఎంపీ అదాల స్పష్టం చేశారు. అదేవిధంగా పింఛన్లు, రేషను మన ఇళ్ల వద్దకే ఇచ్చిన దాఖలాలు గతంలో ఎప్పుడూ జరగలేదని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. గతంలో చిన్నచిన్న పనుల కోసం, సంక్షేమ పథకాల కోసం, ప్రభుత్వ కార్యాలయాల కాళ్లు అరిగేలా తిరిగే పరిస్థితి ఉండేదని అయితే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సేవలన్నీ ఇళ్ల వద్దకే వస్తున్నాయని ఎంపీ ఆదాల తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి అండగా నిలిచి రూరల్ నుంచి పోటీ చేయుచున్న తనకు మద్దతుగా నిలవాలని ఈ సందర్భంగా స్థానిక ప్రజలను ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కోరారు. రానున్న ఐదేళ్ల కాలంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేసి నెంబర్ వన్ స్థానంలో నిలబెడతానని ప్రజలకు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు స్వర్ణ వెంకయ్య, సిహెచ్ హరిబాబు యాదవ్, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి షేక్ రియాజ్, కార్పొరేటర్స్ తాళ్లూరు అవినాష్, డాక్టర్ షేక్ సత్తార్, కో ఆప్షన్స్ సభ్యులు నూనె మల్లికార్జున యాదవ్, సయ్యద్ మొబీనా, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, జిల్లా బిఎస్ఎన్ఎల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు వేలూరు శ్రీధర్ రెడ్డి, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు సిహెచ్ సూరిబాబు, క్లస్టర్ అధ్యక్షులు బెజవాడ మేఘనాథ్ సింగ్, పిండి సురేష్, కొండేటి నరసింహారావు, మల్లె బోయిన వెంకటేశ్వర్లు యాదవ్, యాకసిరి శరత్ చంద్ర, నీళ్ల సునీల్ యాదవ్, అలగర ప్రభాకర్, ఉడతా మురళి యాదవ్, పద్మజ యాదవ్, ఇసనాక సురేందర్ రెడ్డి, బోయిళ్ళ ఆదిరెడ్డి, ఐరెడ్డి సుబ్బారెడ్డి, షేక్ రసూల్, నాయబ్ రసూల్, ఖాదర్ మస్తాన్, జాకీర్, రమణ రాజు, మద్దునూరు రోజా రాణి, పలమాల శ్రీనివాస్, స్థానిక డివిజన్ కన్వీనర్స్, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, వార్డు సచివాల సిబ్బంది, వాలంటీర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూకనపల్లి గ్రామంలో నీళ్లు రావడం లేదు

### అధికారులుకు పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు

**కలువాయ మేజర్ న్యూస్** మండలంలోని నూకనపల్లి పంచాయతీ లో బీసీ కాలనీ కు, ఎస్ సి కాలనీ దాదాపు 100కుటుంబాలకు వీరు సొంత డబ్బులతో బోర్లు వేసుకొని ఉన్న ఆ బోర్లకు నీరు రావడం లేదు. పంచాయతీ పరిధిలో ఇంటికి ఇంటికి కుళాయాలు బిగించారు. వాటికీ నీళ్ల రాకపోవడంతో అధికార సర్పంచ్ అందుబాటులో లేకపోవడం తో షాడో సర్పంచ్ కు చెప్తే మీరు మాకు ఓట్లు యెవ్వలేదు మీకు మీకు నీళ్లు ఎక్కువ అని కర ఖండిగా చెప్పినట్లు చెప్తున్నారు. ఈ విషయాన్నీ అధికారుకు చెప్పిని ఫలితం లేదని వాపోతున్నారు. గ్రామ మహిళలు ఈ విషయం పై ఎంపీడీఓ గోవర్ధన్ కు పిర్యాదు చేశారు



### జనసేన - టీడీపీ ఆత్మీయ పలకరింపు

**నెల్లూరు మేజర్ న్యూస్:** నెల్లూరు నగరంలోని తెలుగుదేశం పార్టీ 42,43 క్లస్టర్ ఇన్‌చార్జ్. జాఫర్ షరీఫ్ ఇంటికి సోమవారం జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్‌రెడ్డి , నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు, జనసేన రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా, తదితరులు వెళ్లారు. వారికి జహీర్ ఆత్మీయ స్వాగతం పలికారు. తొలుత శాలువాలతో ఘనంగా సన్మానించారు. జనసేన – టీడీపీ కలయికలో భాగంగా ప్రతిరోజూ టీడీపీ నేతల ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలవడం జరుగుతుంది. పలు రాజకీయ అంశాలపై వారు సుదీర్ఘంగా చర్చించారు.



త్వరలో జరగబోయే ఎన్నికల్లో జనసేన – టీడీపీ ఉమ్మడి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించే దిశగా అడుగులు వేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ 42వ డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీవారి కల్యాణోత్సవం.

**నెల్లూరు కల్చరల్ మేజర్ న్యూస్:**నెల్లూరులోని మాగుంట లేఔట్ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో గురువారం కార్తీక శుద్ధ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజ ఖకార్యక్రమాలు నిర్వహించారు. శ్రీవారి కళ్యాణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు విశేష సంఖ్యలో తరలివచ్చారు. స్వామి, అమ్మవార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



# బార్ అండ్ "రెస్టారెంట్"లా బడ్డీ కొట్టులా!

వాపోతున్నారు. మద్య తరగతి నుంచి పైతరగతి మద్యం ప్రియులు ఇక్కడకు వెళితే క్షణం కూడ ఉండలేని పరిస్థితులు అక్కడ దర్శన మిస్తున్నట్లు పేర్కొంటున్నారు. పట్టణంలోని ప్రధాన ప్రదేశాల్లో ఉన్న మద్యం దుకాణాలు అన్నీ బార్ యజమానులతో కుమ్మక్కై శివారు ప్రాంతాలకు తరలించడంతో కింది స్థాయి చీప్ లిక్కర్ ప్రియులే ఎక్కువగా వస్తుండడంతో వారికి తగినట్లు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికతోడు ఈ ప్రాంతంలో సిటీల్లో మాదిరి ఏర్పాట్లు చేస్తే గిట్టుబాటు కాదని బార్ యజమానలు పేర్కొంటున్నట్లు తెల్సింది. బార్‌లలో కనీస సౌకర్యాలు అయినా ఏర్పాటు చేయించాల్సిన ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. పట్టణంలోని బార్ అండ్ రెస్టారెంట్‌లలో కనీస సౌకర్యాలు, ఆహారం మందు బాబులకు అందుబాటు దరల్లో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ఇకనైనా ఎక్సైజ్ అధికారులు బార్ రెస్టారెంట్‌లలో అవకతవకలపై దృష్టి నిలిపి మద్యపాన ప్రియులకు మేలు చేయాల్సి ఉంది.

### ఆత్మకూరులో ముసురుపట్టిన వర్షం-

### చలిగాలులు విపరీతం





– చెబుతుండడంతో పొగాకు సాగు ఊపందుకుంది. నారుమడులవద్దకు రైతులు పరుగులు తీస్తున్నారు. నారు తమ పొలాలకు తరలించుకొని ముమ్మరంగా నాట్లు వేస్తున్నారు. ఈపాటికే 75శాతం పొగాకు నాట్లు పూర్తికావాల్సి ఉండగా ఇప్పటివరకు పరిశీలిస్తే 20నుండి30శాతం నాట్లు వేసినట్లుగా చెబుతున్నారు. ఈవర్షంతో నాట్లు వేయడం ఊపందుకుంది. ఆత్మకూరు నియోజకవర్గంలోని మర్రిపాడు మండలం డి.సి.పల్లి కేంద్రపొగాకుబోర్డు పరిధిలో పలుమండలాలకు చెందిన 1995మంది పొగాకు రైతులు సాగుకు రిజిస్ట్రేషన్ చేసుకోగా ఈ బోర్డు పరిధిలో 1632 పొగాకు బ్యారన్లు ఉన్నాయి. 1949హుక్టార్లలో పొగాకు సాగుచేయాల్సిందిగా బోర్డు అనుమతించింది. అయితే రైతులు మరో 20శాతం పొగాకు అనధికారికంగా అదనంగా నాటే పరిస్థితి ఉంది. దిగాలు చెంది ఆకాశంవైపు ఎదురు చూస్తున్న పొగాకు రైతులకు ఈవర్షం ఊరటనివ్వగా వరిసాగు రైతుల్లో కూడా కొంతమేరకు ఆశలు చిగురిస్తున్నాట్లుగా కన్పిస్తోంది.

### కార్తీకపౌర్ణమి సందర్బంగా

### అరుణాచలంకు అదనపు బస్సులు.

**మేజర్ న్యూస్ కావలి:**కావలి పట్టణ ప్రజలు మరియు భక్తుల కోరిక మేరకు కార్తీకపౌర్ణమి సందర్బంగా అరుణాచలం గిరిప్రదక్షణకు అదనపు బస్సులను ఏర్పాటుచేసినట్లు ఎపియస్ ఆర్టీసీ కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతినెలా పౌర్ణమికి ఏర్పాటుచేసే బస్సులో సీట్లు రిజర్వేషన్ పూర్తి ఐనందున, కార్తీకపౌర్ణమి రద్దీ దృష్ట్యా ఈ బస్సులను ఏర్పాటు చేశామని, భక్తులు ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని, తమ సీట్లను ముందుగా రిజర్వేషన్ చేయించుకోవాలని అయన తెలిపారు.

## సర్వేను సమగ్రంగా నిర్వహించాలి

### ఎంఈఓ.1 బాలకృష్ణారెడ్డి



**అనంతసాగరం ( మేజర్ న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేను పొరపాట్లు లేకుండా సమగ్రంగా నిర్వహించాలని ఎంఈఓ 1 ఎం. బాలకృష్ణారెడ్డి అన్నారు. సోమశిల లోని ప్రాథమిక పాఠశాల మెయిన్ లో ఆయన సచివాలయ సిబ్బంది వాలంటీర్లతో కార్యక్రమ నిర్వహణపై అవగాహన సమావేశం నిర్వహించారు. సర్వే కు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన యాప్ ద్వారా ప్రతి గృహానికి వెళ్లి వివరాలు సేకరించి ఆన్లైన్లో వాటిని పొందుపరిచి పక్కాగా సర్వేను నిర్వహించాలని కోరారు. ఈనెల 27వ తేదీ నుండి డిసెంబర్ 3వ తేదీ వరకు వారం రోజులపాటు జరిగే సర్వేలో సమన్వయంతో పనిచేయాలని నిర్లక్ష్యం వహించరాదని ఆయన తెలిపారు.

## ప్రజలు సహకరిస్తే కావలి పట్టణాన్ని చెత్త రహిత మున్సిపాలిటీగా నిర్మిద్దాం.

### కమిషనర్ జి. శ్రావణ్ కుమార్





**కావలి మేజర్ న్యూస్** :కావలి పట్టణంలో మున్సిపల్ కమిషనర్ జి శ్రావణ్ కుమార్ గురువారం వర్షం కారణంగా అనేక ప్రాంతాలలో మురికినీరు చెత్త నిల్వ ఉండడంతో పట్టణ ప్రజలు విన్నపం మేరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా కావలి మున్సిపల్ వార్డ్ 27 లో స్థానిక ఎమ్మెస్సార్ కళాశాల వద్ద డంపింగ్ పాయింట్ ఉన్నది అక్కడ పరిశీలించగా వ్యర్థాలతో ఆ ప్రదేశం అంతా చెత్తాచెదారంతో దుర్వాసనతో నిండిపోయినది వెంటనే తమ సిబ్బందికి పిలిపించి దగ్గర ఉండి అక్కడ చెత్తను డంపింగ్ పాయింట్ ను శుభ్రం చేయడం జరిగింది. అనంతరం కమిషనర్ జి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, కావలి పట్టణ ప్రజలు సహకరిస్తే చెత్త రహిత మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రజలు కూడా సహకరించాలని ఆయన తెలిపారు. అలాగే కావలి మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు పుష్కార్టుతో చెత్త కొరకు మీ గృహాని వద్దకు వస్తారు. వాటిని తడి , పొడి చెత్తగా వేరు చేసి ఇవ్వాలని చెత్తను కాలువలో డ్రైనేజీలో వేసినందు వల్ల అక్కడ మురికి నీరు ఎక్కడికక్కడ ఆగిపోయి దోమలు చేరే ప్రమాదం ఉందని, తద్వారా ప్రజలకు జ్వరాలు.విష జ్వరాలు వచ్చే అవకాశం ఉంది కాబట్టి ప్రతి ఒక్కరూ చెత్తను మీ దగ్గరకు పుష్కట్ వచ్చినపుడు తడి, పొడి చెత్త ను వేరువేరుగా ఇవ్వాలని, రోడ్లమీద చెత్త పడవేయకూడదని ఆయన తెలిపారు. కావలి పట్టణంలో పారిశుద్ధ్య కార్మికుల సంఖ్య తక్కువగా ఉండడం వలన కొంత ప్రజలకు అసౌకర్యంగా ఉందని, త్వరలోనే సిబ్బంది కొరత లేకుండా భర్తీ చేస్తామని తెలిపారు. కావలి పట్టణ ప్రజలు సహకరించాలని ,ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో 27 వార్డు సెక్రెటరీ సునీత మేస్త్రి తిరుపతి పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రైల్వే కింద వంతెనలతో ప్రజల అవస్థలు



**గూడూరు, మేజర్‌న్యూస్** రైల్వే శాఖ ప్రమాదాల నివారణ...పొదుపు చర్యల్లో భాగంగా నిర్మించిన కింద వంతెన(అండర్ పాస్)లు ప్రజల పాలిట శాపంగా మారాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. రైల్వే క్రాసింగ్‌ల వద్ద కాపలాదారు నియామకాలు ప్రతిబంధకంగా మారడంతోపాటు ప్రమాదాలు తోడవడంతో ఆయా ప్రదేశాల్లో కింద వంతెనల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో కింద వంతెన నిర్మాణాలు కొన్ని పూర్తి చేసుకోగా మరికొన్ని నిర్మాణాలు సాగుతున్నాయి. నిర్మణాలు పూర్తైన ప్రదేశాల్లో కొద్దిపాటి వర్షానికే కింద వంతెనలు నీటి మయంగా మారడంతో ప్రజలు వాహనదారులు అందులో నుంచి రాకపోకలు సాగించ లేక అవస్థలు పడుతున్నారు. కింద వంతెనల నిర్మాణాలు మంచిదే అయినా అధికారుల నిర్లక్ష్యం గుత్తేదారుల స్వార్ధంతో వర్షపు నీరు వెల్లేందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయక పోవడంతో చిన్నపాటి వర్షానికే నీటి మయం అవుతున్నాయి. రైల్వ క్రాసింగ్‌ల వద్ద గేట్‌మెన్ (కాపలాదారు)ల నిర్లక్ష్యంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయిని కింద వంతెనలు నిర్మిస్తే అసలుకే మోసంగా ఉందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లేక గ్తుదారులు వంతెనల నిర్మాణంలో ప్రమాణాలు పాటించక పోవడం వలనే వర్షపు నీరు వంతెన లోపల భాగంలోనే నిలిచి పోతున్నట్లు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా రైల్వే అధికారులు ప్రజల సౌకర్యం కోసం నిర్మించిన కింద వంతెనలు అన్ని వేళలా ఉపయుక్తంగా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవల్సి ఉంది. ఈ ప్రాంతంలో నిర్మించిన కింద వంతెనలు పరిశీలించి నీటి ముంపుకు గురైన వాటికి వర్షపు నీరు పోయే విధంగా చర్యలు తీసుకోవల్సి ఉంది.

# పంటపాలెంలో మంత్రి కాకాణికి భారీ మెజార్టీ కావాలి.

## మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో సర్పంచ్ ఆలపాక.




**ముత్తుకూరు నవంబర్ 23( మేజర్ న్యూస్)** జరగనున్న శాసనసభ ఎన్నికల్లో రాష్ట్ర మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి పంటపాలెం గ్రామం నుండి భారీ మెజార్టీ రావాలనిఆ దిశగా గ్రామ వాలంటీర్లు పనిచేయాలనిపంటపాళెం గ్రామ సర్పంచ్ ఆలపాక శ్రీనివాసులు అన్నారు. గురువారం పంటపాలెం గ్రామంలో మానమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం జరిగింది. స్థానిక సర్పంచ్ ఆలపాక అధ్యక్షత వహించారు. మండల గ్రామ సచివాలయాల కన్వీనర్ నెల్లూరు శివప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు విజయ్ కుమార్ రెడ్డి, ఎంపీడీవో లక్ష్మణ్ రావు, గ్రామ సచివాలయం డిడిఓ రావుల వెంకటేశ్వర్లు, సచివాలయం కన్వీనర్లుచెంగారెడ్డి , హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యక్ష నగదు బదిలీ , పరోక్ష ప్రయోజనాల చార్ట్ ను సర్పంచ్ తో పాటు ప్రజాప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ నేపథ్యంలో గృహ సారథలు, గ్రామ వాలంటీర్లకు మా నమ్మకం నువ్వే జగనన్న కిట్లును ప్రజా ప్రతినిధులు పంపిణీ చేశారు. అనంతరం ఈ కార్యక్రమం గురించి స్థానిక సర్పంచ్ ఆలపాక మాట్లాడారు. జరగనున్న శాసనసభ ఎన్నికలు చాలా కీలకమైన అంశంగా గుర్తుపెట్టుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్ మళ్ళీ పరిపాలిస్తేనే గ్రామ వాలంటీర్లకు భవిష్యత్తు ఉంటుందని ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేసిన సంక్షేమాన్ని, అభివృద్ధిని తెలియపరచాలన్నారు. మండల గ్రామ సచివాలయాల కన్వీనర్ నెల్లూరు మాట్లాడారు. ప్రతిరోజు 15 గృహాలకు గ్రామ వాలంటీర్లు, గృహ సారధులు , సచివాలయం కన్వీనర్ సంయుక్తంగా వెళ్లి ప్రభుత్వం చేసే మంచిని వివరించాలని కన్వీనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వాలంటీర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


**SULLURPET MUNICIPALITY**
8-2-1, Park Street, Sullurpet- 524121
Mail : sullurpet.mplty@gmail.com
Phone : 7093900652

ROC No: 27/2023/E1 తేది: 23.11.2023

**ఇ-ప్రోక్యూర్‌మెంట్ టెండరు నోటీసు**

సూళ్లూరుపేట పురపాలకసంఘము పరిధిలో మునిసిపల్ సాధారణ నిధులతో 4 పనులకు ఇ-ప్రోక్యూర్‌మెంట్ ప్లాట్ ఫారం క్రింద ఆన్ లైన్ టెండర్లు కోరబడుతున్నవి. టెండరు దారులు ఇ- మార్కెట్ ప్లేస్, అనగా www.apeprocurement.gov.in నుండి టెండరు షెడ్యూలన్ను డౌన్‌లోడ్ చేసుకోనవచ్చు మరియు తదుపరి వివరాలు పొందవచ్చును. టెండర్ల స్వీకరణకు మొదలు తేది: 23-11-2023, టెండర్లు వేయుటకు చివరి తేది: 08-12-2023

సం/- మునిసిపల్ కమీషనరు
సూళ్లూరుపేట పురపాలకసంఘము



**CHANGE OF NAME**

I, M MOKSHITA JAIN D/o G MUKESH KUMAR JAIN(Old Name) D.No. 16-1-570-2, Prince Paradise, 2 nd Floor, Thipparajuvari Street, Nellore, SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **MOKSHITA JAIN** D/o MUKESH KUMAR JAIN(New Name)

**CHANGE OF NAME**

I, M REKHA JAIN W/o MUKESH KUMAR JAIN (Old Name) resident of D.No.16-1-570-2, Prince Paradise, 2 nd Floor, Thipparajuvari Street, Nellore, SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **REKHA JAIN** W/o MUKESH KUMAR JAIN (New Name)

**CHANGE OF NAME**

I, G MUKESH KUMAR JAIN S/o GANESHMAL (Old Name) resident of D.No.16-1-570-2, Prince Paradise, 2 nd Floor, Thipparajuvari Street, Nellore, SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **MUKESH KUMAR JAIN** S/o GANESHMAL (New Name)

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని శ్రీధర్‌గార్డెన్స్ కళ్యాణమండపంలో బుధవారం రాత్రి జరిగిన మునగచర్ల కుటుంబ వివాహమహోత్సవ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. మర్రిపాడు మండలం డి.సి.పల్లికి చెందిన ఆర్టీసీ ఉద్యోగి మునగచర్ల వెంకటేశ్వరరావు-కమల దంపతుల కుమార్తె దీపిక, హైదరాబాదుకు చెందిన యాచమనేని రాఘవరావు-సౌభాగ్యం దంపతుల కుమారుడు సూర్యనారాయణరావుల వివాహం జరిగింది. వధూవరులు దీపిక-సూర్యనారాయణరావులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి వధూవరుల తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థి అదృశ్యం -తల్లడిల్లుతున్న తల్లి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మండలం వాసిలికి చెందిన కోలా పెంచలప్రతాప్ అనే విద్యార్థి మూడు రోజులుగా కనిపించడం లేదని తల్లి మంజుల ఆవేదనతో తల్లడిల్లుతోంది. ఆత్మకూరులోని ఓ కాలేజిలో తమ కుమారుడు ప్రతాప్ ఇంటర్మీడియట్ (ఎంపిసి) ప్రథమ సంవత్సరం చదువుతున్నాడని, ఔటింగ్‌కని వెళ్ళిన తమ కుమారుడు తిరిగిరాలేదని, ఎంతగా గాలిస్తున్నా ఆచూకీ లభించడంలేదని మంజుల పేర్కొంది. తన కుమారుడు అదృశ్యమైన విషయమై పోలీసులకు ఫిర్యాదు చేశానని ఆమె తెలిపారు. ఎవరికైనా కనిపిస్తే 8019782215 నెంబరుకు ఫోన్ చేయాలని మంజుల కోరారు.

## కనీసవసతులు కరువైన అధునాతన బస్టాండు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో అధునాతనంగా నిర్మించిన ఎంజిఆర్ మున్సిపల్ బస్టాండులో కనీస వసతులు కరువయ్యాయని ప్రయాణీకులు వాపోతున్నారు. గతంలో ఉన్న బస్టాండును తొలగించడంతో రెండేళ్ళపాటు జనాలు ఎండ,వానలో తీవ్రంగా ఇబ్బందిపడుతూ దుకాణాలపంచన పడిగాపులుంటుండేవారు. కాగా ప్రస్తుత శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి తన అన్న దివంగత మేకపాటి గౌతంరెడ్డి పేరుతో ఏర్పాటుచేసి ఎంజిఆర్ ఫౌండేషన్ ద్వారా సొంత నిధులు వెచ్చించి దాదాపు 4కోట్ల రూపాయల వ్యయంతో అధునాతన బస్టాండును నిర్మించి 6నెలల క్రితం మంత్రుల చేతులమీదుగా ప్రారంభించారు. కాగా నిత్యం రద్దీగా వందలాదిమంది ప్రయాణీకుల తాకిడి ఉన్న ఈబస్టాండులో కేవలం 32మంది కూర్చునేందుకు మాత్రమే కుర్చీలు ఏర్పాటు చేయగా మిగతావారు నేతమీద కూర్చుంటూ బస్సులకోసం వేచి ఉంటూ ఇబ్బందిపడుతున్నారు. ఫ్యాన్లు లేనందున ఇబ్బందిగా ఉందని, తాగునీటి సౌకర్యం లేదని, అక్కడ నిర్మించిన గదుల్లో దుకాణాలు కూడా ప్రారంభించనందున కనీస అవసరాలు తీరే పరిస్థితి లేదని కూడా పలువురు ప్రయాణీకులు తీవ్ర ఆవేదనతో చెబుతున్నారు. బస్టాండును అధునాతనంగా నిర్మించినా కనీస వసతులు కల్పించనవసరం లేదా అని ప్రశ్నిస్తున్నారు. ఈ వసతులను మున్సిపాలిటీవారు సమకూర్చాలా, ఆర్టీసీ వారు సమకూర్చాలా, ఎంజిఆర్ ట్రస్ట్ వారు సమకూర్చాలా అని కూడా పలువురు చర్చించుకుంటున్నారు. శాసనసభ్యులు వెంటనే చొరవచూపి బస్టాండులో కనీసవసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు ప్రయాణీకులు కోరుతున్నారు.

# మ్యానిఫెస్టోకు అసలైన అర్థం చెప్పిన ఘనత జగనన్నదే





### అందరి జీవనప్రమాణాలు పెంచేలా పాలన జగనన్నదే

### -ఎమ్మెల్యే "మేకపాటి"

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీల మ్యానిఫెస్టోను తప్పకుండా అమలుచేసి అసలైన అర్థం చెప్పిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిదేనని, రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజల జీవనప్రమాణాలు పెంచేలా పాలన సాగించిన ఘనత కూడా జగనన్నదేనని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆత్మకూరు మండలం కరటంపాడు సచివాలయంలో ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కు మళ్ళీ జగన్ ఎందుకుకావాలి అనే కార్యక్రమంలో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రజలకు సంక్షేమపథకాల ద్వారా చేకూర్చిన లబ్ధి వివరాల బోర్డులను ఆయన ఆవిష్కరించారు. సంక్షేమఫలాల వివరాల బుక్‌లెట్‌లను ఆయన ప్రజలకు అందజేశారు. సచివాలయం సమీపంలో వైసిపి పతాకాన్ని ఆవిష్కరించారు. సచివాలయంలో నిర్వహించిన సమావేశంలో విక్రమ్‌రెడ్డి ప్రసంగిస్తూ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించిన అనంతరం తన తండ్రి గతంలో అమలుచేసిన పథకాలను కొనసాగిస్తూనే అనేక వినూత్న వ్యవస్థలు, సంక్షేమ పథకాలను అమలులోకి తెచ్చారని పేర్కొన్నారు. నాలుగున్నరేళ్ళ వైసిపి పాలనలో ప్రజలకు ఏమిచేశారనే విషయం తెలియజేయాల్సి ఉందని, జగన్మోహన్‌రెడ్డి తన పాలనలో విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులు తెచ్చారని, ఆంగ్లమాద్యమాన్ని ప్రవేశపెట్టారని, ప్రతిపక్షాలు అడ్డుకున్నా లెక్కచేయకుండా అమలుచేసినందున మన రాష్ట్రం నుండి 10మంది అగ్రరాజ్యాలకు వెళ్ళి మన రాష్ట్ర సత్తాచాటారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. 2004లో ముఖ్యమంత్రిగా జనరంజకపాలన అందించిన వైఎస్‌రాజశేఖర్‌రెడ్డిని అందరూ ఆదరించి 2009లో మళ్ళీ ముఖ్యమంత్రిని చేశారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర విభజనతో హైదరాబాదు రాజధానిని మనం కోల్పయామన్నారు. 2014లో అధికారం చేపట్టిన నేత విజయవాడదగ్గరే రాజధాని ఏర్పాటు చేస్తానని చెప్పి ప్రజల ఆశలను అక్కడే నిలిపివేశారని, రాష్ట్రాభివృద్ధిని విస్మరించారని, 2019లో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి దివంగత రాజశేఖర్‌రెడ్డికన్నా మెరుగ్గా సంక్షేమపథకాలు అమలుచేస్తున్నారని మేకపాటి వెల్లడించారు. ప్రతి ఒక్కరూ జగనన్న సంక్షేమపాలనను మళ్ళీ కావాలని కోరుకోవాలని, రానున్న ఎన్నికల్లో అందరూ ఆదరించాలని విక్రమ్‌రెడ్డి కోరారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు మండలాధ్యక్షుడు , జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్రనాయుడులు ప్రసంగించారు. ఆత్మకూరు మున్సిపల్ కౌన్సిలర్ చెరుకూరు కామాక్షయ్యనాయుడు, మండల ఉపాధ్యక్షుడు ఖాసిమ్‌సాహెబ్, వైసిపి నాయకులు ధనాల రమేష్‌నాయుడు, కరేటి హజరత్‌రెడ్డి, నెట్టెం పిచ్చయ్యనాయుడు, గ్రామానికి చెందిన వైసిపి నాయకులు, ప్రజలు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు పట్టణంలో రోడ్డు విస్తరణ గ్రహణం తొలిగించేనా




**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని ప్రధానరహదారి కొంతమేరకు విస్తరణ పనులు నిలిచిపోయి ఒకటి కాదు,రెండుకాదు తొమ్మిదేళ్ళవుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని, ఇంకా గ్రహణం వీడడం లేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ విషయమై ఎన్నిదపాలుగా ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తెస్తున్నా ఎవరూ స్పందించడం లేదు. ప్రధానమైన పట్టణంలోని మెయిన్‌రోడ్డు విస్తరణ ఆగిపోగా ఇంతటి నిర్లక్ష్యమా అని కూడా పలువురు ప్రశ్నిస్తున్నారు. అప్పట్లో కొందరు రోడ్డుకిరువైపులా ఉన్న గదుల యజమానులు అభ్యంతరం పెట్టడం, కోర్టులో స్టేపొందడం తదితర కారణాలతో పట్టణంలోని సోమశిల రోడ్డు సెంటరు నుండి ఆర్టీసీ డిపోవరకు రహదారి విస్తరణ, డివైడర్లు, సెంట్రల్‌లైటింగ్ పనులు నిలిచిపోయాయి. అయితే కోర్టు పెండింగ్‌లు కూడా పరిష్కారం కాగా ప్రభుత్వం నిధులు విడుదల చేయనందున పనులు పున:ప్రారంభం కావడం లేదని తెలుస్తోంది. 2012లో ఆనం రామనారాయణరెడ్డి ఉమ్మడి రాష్ట్ర ఆర్థికశాఖా మంత్రిగా ఉన్నసమయంలో ఆత్మకూరు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులకు పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయించారు. అందులో భాగంగా నెల్లూరు-ముంబాయి రహదారిపై నెల్లూరుపాళెం నుండి పట్టణంలోని సోమశిల రోడ్డు వరకు ఆర్‌అండ్‌బి ఆధ్వర్యంలో, అక్కడనుండి పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయభవనం వరకు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిధులు వెచ్చించి రోడ్డును విస్తరించి డివైడర్లు, సెంట్రల్‌లైటింగ్ ఏర్పాటు చేశారు. అయితే సోమశిల రోడ్డు సెంటర్ నుండి ఆర్టీసీ డిపోవరకు కొందరు దుకాణాదారులు, భవనాల యజమానులు రోడ్డు మద్య నుండి 35అడుగులు రోడ్డు విస్తరిస్తే తమ స్థలాలు కోల్పోవాల్సి ఉంటుందని, భవనాలు కొంతమేరకు తొలగించాల్సి ఉంటుందని అభ్యంతరం తెలిపారు. అప్పట్లో రామనారాయణరెడ్డి అధికారులు, భవనాల యజమానులతో చర్చించి 30అడుగులుగా నిర్ణయించారు. అక్కడేమో సమ్మతి తెలిపిన కొందరు ఈనిర్ణయంపై కోర్టులో స్టేపొందారు. దాంతో అక్కడ రోడ్డు విస్తరణ పనులు నిలిచిపోయాయి. 2013లో ఈపనులు జరుగగా ఆర్టీసీ డిపోనుండి సోమశిల రోడ్డు సెంటరు వరకు పనులు జరగకుండా నిలిచిపోయాయి. అయితే కోర్టులో పెండింగ్‌లు తొలిగిపోగా నష్టపరిహారం చెల్లింపు, రోడ్డు పనులుకు 3కోట్ల రూపాయలుండగా ఆరుకోట్ల రూపాయలు అవసరమని ఆర్‌అండ్‌బి అధికారులు ప్రభుత్వానికి లేఖ రాశారు. అక్కడ నుండి నిధులు మంజూరు కాలేదు. ఈలోగా రోడ్డు గుంటలమయమై జనాలు,వాహనకారులు నానా అవస్థలు పడసాగగా ఆర్‌అండ్‌బి అధికారులుతాత్కాలికంగా తారురోడ్డు వేశారు. డివైడర్లు, సెంట్రల్‌లైటింగ్‌కు మున్సిపాలిటీ నిధులు సిద్ధంగా ఉంచినా రోడ్డు విస్తరణ జరగనందున వారు ఆనిధులతో ఇతరత్రా పనులు చేపట్టారు. ఇక అప్పటినుండి ప్రభుత్వం నుండి నిధులు మంజూరుకాలేదు. రోడ్డు విస్తరణకు పట్టిన గ్రహణం వీడడం లేదు. పట్టణంలో పాతహాలు సెంటరునుండి సోమశిల రోడ్డువరకు, ఆర్టీసీ డిపోనుండి నెల్లూరుపాళెఉం వరకు రోడ్డు విస్తరించి డివైడర్లు నిర్మించి సెంట్రల్‌లైటింగి వేయగా ఆకర్షణీయంగా ఉండగా మద్యలో మాత్రం రోడ్డు సింగిల్‌గా, సెంట్రల్‌లైటింగ్, డివైడర్లు లేకుండా ఉండగా ఈరోడ్డు జనాలకు, వాహనకారులకు అసౌకర్యంగా ఉంటోంది. మరి ఈరోడ్డుకు పట్టిన గ్రహణం వీడాలంటే మంత్రి మేకపాటి గౌతంరెడ్డి దృష్టి సారిస్తే ఆఘమేఘాలమీద కాగలదని సర్వత్రా అభిప్రాయపడినా ఫలించలేదు. గౌతంరెడ్డి మృతిచెందడంతో ఆయన రాజకీయవారసుడుగా విచ్చేసిన మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించాలని సర్వత్రా కోరుతున్నారు.

## రూ.4.8 లక్షల విలువచేసే గంజాయి స్వాధీనం

## చేసుకున్న సబ్ అధికారులు

## 24 కిలోలు గంజాయి స్వాధీనం

## ఆంధ్రా నుండి కర్ణాటక కు గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న

## వ్యక్తులు ఇద్దరు కర్ణాటక వాసులు అరెస్ట్





తిరుపతి జిల్లా తడ సూర్య మేజర్ న్యూస్ :సూళ్లూరుపేట మీదుగా కర్ణాటకకు గంజాయిని తరలిస్తున్న ఇద్దరు గంజాయి స్మగ్లర్లను సెబ్ అధికారులు గురువారం సూళ్లూరుపేట బస్టాండ్ లో పట్టుబడింది , వారి వద్ద నుండి 24 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు ,మరో ఇద్దరి కోసం గాలిస్తున్నారు, బెంగుళూరు ప్రాంతానికి చెందిన ప్యాట్రిక్ బెన్ను అనే వ్యక్తి ఇద్దరు కిరాయి వ్యక్తులను ఏర్పాటు చేసుకుని ,రాష్ట్రం లోని కాకినాడ జిల్లా తుని ప్రాంతం కు చెందిన వినయ్ అనే వ్యక్తి వద్దనుండి కర్ణాటకకు చెందిన కిరాయి వ్యక్తులు సుధాకర్ ,పెంచలయ్య వేణు అనే ఇద్దరు 24 కిలోల గంజాయిని రెండు బ్యాగుల్లో సూళ్లూరుపేట మీదుగా కర్ణాటకకు తరలిస్తుండగా స్థానిక బస్టాండ్ లో వారిని సెబ్ అధికారులు పట్టుకోవడం జరిగింది, వారిని అరెస్ట్ చేసి 4 .8 లక్షలు విలువచేసే గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఈ కేసు తో సంబంధం ఉన్న మరో ఇద్దరినీ త్వరలో అరెస్ట్ చేయనున్నట్లు సి ఐ సూర్యనారాయణ తెలియజేసారు.

## మరోసారి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సీఎం

## కావాలని కాశీలో పూజలు

## నిర్వహించిన సుధీర్ కుమార్ రెడ్డి

**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 2024 ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రి కావాలని, కిలివేటి సంజీవయ్య సూళ్లూరుపేట ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ సాధించాలని కోరుతూ వైసీపీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు, సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్తమాలెం సుధీర్ కుమార్ రెడ్డి పలువురు వైసిపి నేతలతో కలసి కాశీ విశ్వనాథని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాశీలోని విశ్వనాధుని ఆలయంలో విశిష్ట వైదిక పూజలు నిర్వహించిన వారు సీఎం జగన్ మరోసారి ముఖ్యమంత్రి కావాలని, ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య హ్యాట్రిక్ సాధించాలని కోరారు.

## 26 న శబరి శ్రీరామ క్షేత్రంలో కార్తీక పౌర్ణమి వేడుకలు.

**నెల్లూరు కల్చరల్ మేజర్ న్యూస్:**నెల్లూరు నగరంలోని శబరి శ్రీరామ క్షేత్రంలో ఈనెల 26వ తేదీన కార్తీక పౌర్ణమి సందర్భంగా విశేష పూజలు నిర్వహించుచున్నట్లు ఆలయ ధర్మకర్తల మండలి ప్రతినిధులు తెలిపారు.
ఈ సందర్భంగాధర్మకర్తల మండలి ప్రతినిధులు మాట్లాడుతూ
26 సాయంత్రం శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం, సహస్త్ర దీప అలంకరణ సేవ, కృత్తిక దీపం, బంగారు పుష్ప అర్చన జరుగుతాయన్నారు. మొదట ఉదయం 9 గంటలకు సామూహిక సత్యనారాయణ వ్రతం జరుగుతుందని, భక్తులు తరలిరావాలని కోరారు.

# 27 లోగా ఆన్ లైన్ లో పొందుపరచాలి

## విద్యుత్ నగదు బదిలీ పథకం పై విద్యుత్ శాఖ ఎస్ఈ విజయన్ సమీక్ష

**నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్)**నెల్లూరు నగరంలోని విద్యుత్ భవన్ లో వ్యవసాయ విద్యుత్ నగదు బదిలీ పథకం పై జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ వి.విజయన్ జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్,అసిస్టెంట్ ఇంజనీర్స్ మరియు అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్ ,జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్స్ తో టెలికాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ ఈ టెలి కాన్ఫరెన్స్ ముఖ్య ఉద్దేశం వ్యవసాయ విద్యుత్ నగదు బదిలీ పథకం (డిబిటి)కు సంబంధించిన బాంక్ అకౌంట్స్ వివరాలు ఆన్ లైన్ లో పొందుపరిచే ప్రక్రియ ఇంకా పూర్తిచేయ్యలేదన్నారు. ఈ నెల 27 వ తేదీ లోగా పూర్తిచేయాలని ఆదేశాలు జారీచేశారు. ఈ ఆన్ లైన్ అకౌంట్ ప్రక్రియ పూర్తి అవగానే ప్రభుత్వం రైతులకు అందిస్తున్న ఉచిత విద్యుత్ కు సంబంధించిన సబ్సిడీని వ్యవసాయ వినియోగదారుల అకౌంట్స్ లకు జమచేయడం జరుగుతుందన్నారు. ఈ డిబిటి స్కీం కు సంబంధించి ఏ.ఈ. లు సేకరించి ఆన్ లైన్ లో పొందుపరిచిన బ్యాంక్ అకౌంట్స్ వివరాలు చాలా ఇన్ వ్యాలీడ్ బ్యాంక్ అకౌంట్స్ ఉన్నాయని



కావున ఏ.ఈ. లందరు యుద్ధప్రాతిపదికన ఈ నెలాఖరు లోగా పూర్తిచేయాలని తెలిపారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లోనే కార్పొరేట్ ఆఫీస్ నుండి చీఫ్ జనరల్ మేనేజర్ రెవిన్యూ%డ% ఇంటర్నల్ ఆడిట్ కోటశేఖర్ రాజ ధర్మజ్ఞాని మాట్లాడుతూ వ్యవసాయ విద్యుత్ కు సంబంధించి మన సంస్థ కు ప్రభుత్వం అన్ని చార్జెస్ కలుపుకొని సబ్సిడీ క్రింద ఒక యూనిట్ కు రూ.8.12 పై. చెల్లిస్తుందని తెలిపారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి గారుఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎమ్%డ%పి పరందామయ్య పాల్గొన్నారు.

# 27 లోగా ఆన్ లైన్ లో పొందుపరచాలి



## ... విద్యుత్ నగదు బదిలీ పథకం పై విద్యుత్ శాఖ ఎస్ఈ విజయన్ సమీక్ష

**నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్)**నెల్లూరు నగరంలోని విద్యుత్ భవన్ లో వ్యవసాయ విద్యుత్ నగదు బదిలీ పథకం పై జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ వి.విజయన్ జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్,అసిస్టెంట్ ఇంజనీర్స్ మరియు అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్ ,జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్స్ తో టెలికాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ
ఈ టెలి కాన్ఫరెన్స్ ముఖ్య ఉద్దేశం వ్యవసాయ విద్యుత్ నగదు బదిలీ పథకం (డిబిటి)కు సంబంధించిన బాంక్ అకౌంట్స్ వివరాలు ఆన్ లైన్ లో పొందుపరిచే ప్రక్రియ ఇంకా పూర్తిచేయ్యలేదన్నారు. ఈ నెల 27 వ తేదీ లోగా పూర్తిచేయాలని ఆదేశాలు జారీచేశారు. ఈ ఆన్ లైన్ అకౌంట్ ప్రక్రియ పూర్తి అవగానే ప్రభుత్వం రైతులకు అందిస్తున్న ఉచిత విద్యుత్ కు సంబంధించిన సబ్సిడీని వ్యవసాయ వినియోగదారుల అకౌంట్స్ లకు జమచేయడం జరుగుతుందన్నారు. ఈ డిబిటి స్కీం కు సంబంధించి ఏ.ఈ. లు సేకరించి ఆన్ లైన్ లో పొందుపరిచిన బ్యాంక్ అకౌంట్స్ వివరాలు చాలా ఇన్ వ్యాలీడ్ బ్యాంక్ అకౌంట్స్ ఉన్నాయని కావున ఏ.ఈ. లందరు యుద్ధప్రాతిపదికన ఈ నెలాఖరు లోగా పూర్తిచేయాలని తెలిపారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లోనే కార్పొరేట్ ఆఫీస్ నుండి చీఫ్ జనరల్ మేనేజర్ రెవిన్యూ%డ% ఇంటర్నల్ ఆడిట్ కోటశేఖర్ రాజ ధర్మజ్ఞాని మాట్లాడుతూ వ్యవసాయ విద్యుత్ కు సంబంధించి మన సంస్థ కు ప్రభుత్వం అన్ని చార్జెస్ కలుపుకొని సబ్సిడీ క్రింద ఒక యూనిట్ కు రూ.8.12 పై. చెల్లిస్తుందని తెలిపారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి గారుఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎమ్%డ%పి పరందామయ్య పాల్గొన్నారు.

## జగనన్న దళిత డప్పుల మేళ,

నెల్లూరు కల్చరల్ మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముభాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో, ప్రజా జ్యోతి చైతన్య కళావేదిక వారి నెల్లూరు టౌన్ హోల్ నందు జగనన్న దళిత డప్పు మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తూ మొదటిరోజు ప్రారంభ కార్యక్రమం లో ఐ ఎన్ పి ఆర్ డి డి కె సదారావు చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది. ప్రభుత్వం వారు కళాకారులకు ఐడి కార్డులు ఏర్పాటు చేస్తున్నారు కళాకారులందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు అనుకున్న పడిపోతున్న జానపద కళలను వెలికితీస్తున్నటువంటి ప్రజా జ్యోతి చైతన్య కళావేదిక వారిని అభినందించారు,ప్రజా జ్యోతి చైతన్య కళావేదిక చైర్మన్ కే రమణశ్రీ మాట్లాడుతూ జగనన్న డప్పుల మేళాతోపాటు కొమ్ము జోడు, జానపద కోలాటాలు,పౌరాణిక పద్య నాటకాలు వివిధ రకాల జానపద కలలు ప్రదర్శించబడతాయని తెలియజేశారు పాల్గొన్న కళాకారులు అందరికీ మహాకవి గుర్రం జాషువా పురస్కారాలు అందించబడతాయని తెలియజేశారు.



కార్యక్రమంలో వైయస్సార్సీపిసాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షులు నెల్లూరు బాబు , సీనియర్ నటి రేపాల రమణా సతీమణి రేపాల శ్రీ లక్ష్మీ , నెల్లూరు భానుమతి, సింగరాయకండ పద్మ, సులోచనమ్మ విమలమ్మ నటులు ఎంబేటి జయరాజు, భద్రాచలం బాబు, తల్లు సీనయ్య డప్పుల బృందం , ప్రముఖ హార్మోనిస్టులో తిరుపాల్ రెడ్డి శ్రీహరి వెంకటాద్రి,కామాక్షి, సంస్థ కార్యనిర్వాకులు మంద వెంకట్ రావు 200 మంది జానపద పౌరాణిక కళాకారులూ పాల్గొన్నారు.

## ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ ఫర్ యంగ్ సిటిజన్స్ పై సెమినార్

**కోట, మేజర్ న్యూస్** కోట మండలం విద్యానగర్ ఎంబికేఆర్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాలలో కేఎల్ యూనివర్సిటీకి చెందిన కామర్స్ విభాగం అధిపతి డాక్టర్ వి నరేంద్ర ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ ఫర్ యంగ్ సిటిజన్స్ అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేంద్ర మాట్లాడుతూ ఫైనాన్షియల్ విద్య అనేది విద్యార్థులలో సృజనాత్మక ఆలోచనలను పెంపొందించడానికి, సహజమైన వ్యాపార దృక్పథాన్ని, నిర్ణయాత్మకపద్ధతులుపెంపొందించడంలో తోడ్పడుతుందన్నారు.

వ్యాపారంగంలో ఏ విధంగా నిలదొక్కుకోవాలో ఫైనాన్షియల్ రంగం నేర్పుతుందన్నారు. విద్యార్థులు ప్రాథమిక స్థాయిలో ఆర్థిక రంగానికి సంబంధించిన పత్రికలు ఎకనామిస్ట్ వాల్ స్ట్రీట్ జనరల్ ఎకనామిక్స్ టైమ్స్ పంటి వాటి ద్వారా ఇంటర్నెట్ ద్వారా ఆర్టికల్ చదవడం నేర్చుకోవాలన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పరిశ్రమను స్థాపించి తాను అభివృద్ధి చెందడంతో పాటు దేశాభివృద్ధికి తోడ్పడే విధంగా వివిధ రకాల ఆర్థిక వ్యవహారాలను అధ్యయనం చేయడానికి సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ టి రాజేష్, కామర్స్ హెడ్ కే కస్తూరయ్య, అధ్యాపకులు వి సుజిత, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ గాది శ్రీనివాస్, హరికృష్ణ అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు

# జగన్ లేఅవుట్ లో పేద ప్రజల ప్రాణాలకు రక్షణ ఉందా... ? - సూటిగా ప్రశ్నించిన మాలేపాటి.





**కావలి మేజర్ న్యూస్:**కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో ఈరోజు సాయంత్రం నియోజకవర్గ టిడిపి కార్యాలయం నందు పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. మలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ, ఈనెల 28వ తేదీన చలో దామవరం కార్యక్రమాన్ని చేపడుతున్నామని, ఈ కార్యక్రమాన్ని పార్టీ కుటుంబ సభ్యులందరూ దిగ్విజయం చేయవలసిందిగా కోరారు.జగనన్న కాలనీలో ఇటీవల కురిసిన చిన్నపాటి వర్షానికి ఇల్లు కూలిపోతే ప్రతిపక్షాలు విమర్శ చేయకూడదా..? అంటూ ఎమ్మెల్యేని సూటిగా ప్రశ్నించారు.మనిషి గట్టిగా నెడితే పడిపోయే ఇలాంటి ఇళ్ళల్లో రేపు పేద ప్రజలు నివాసం ఉంటే వారి ప్రాణాలకు రక్షణ ఉంటుందా అని ప్రశ్నించారు.గడప గడపకు తిరిగుతూ ఎం.ఎల్.ఏ ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రజలకు అబద్దాలు చెప్తున్నారని, జగనన్న ఇళ్ల నిర్మాణంలో జరిగిన అవినీతిని బయటకు లాగి, అవినీతికి కారణమైన వారికి శిక్ష పడే విధంగా తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.అదేవిధంగా కావలి రాజకీయాలపై పలు ఊహాగానాలు ఉన్నాయంటూ పత్రికా విలేకరులు అడిగిన ప్రశ్నకు సూటిగా సమాధానం చెబుతూ, అధిష్టానం నిర్ణయం మేరకే ఇక్కడ ఇన్చార్జిగా పనిచేస్తున్నానని, ఇన్చార్జి అంటే అర్థం. పోటీ చేసేది కూడా నేనే అంటూ ధీమా వ్యక్తం చేశారు. లేనిపోని సందేహాలకు తావు లేకుండా తెలుగుదేశం, జనసేన పార్టీల ఐక్యతతో కావలిలో భారీ మెజారిటీ సాధిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట..

### 1500 అయ్యప్ప స్వామి భక్తులచే విగ్రహం ఏర్పాటు..

**సంగం. మేజర్ న్యూస్** సంగం మండల కేంద్రంలోని శ్రీ కామాక్షి దేవి సమేత సంగమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి ఆలయ కుంభాభిషేక మహోత్సవాలు అంగరంగ వైభవంగా గురువారం ముగిశాయి. ముందుగా ఆలయం లో శ్రీ ధర్మశాస్త్ర .శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి విగ్రహం. వినాయకుడు. సుబ్రహ్మణ్యస్వామి. శ్రీ వేణుగోపాలస్వామి. మాలికాపురత్తమ్మ విగ్రహాలను అంగరంగ వైభవంగా విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. అనంతరం స్వామివారికి ఎదురుగా ఉన్నటువంటి 18 మెట్ల పైన కలసిస్థాపన చేసి కర్పూరం వెలిగించి హారతులు ఇచ్చారు భక్తులు టెంకాయలు కొట్టి కర్పూరం వెలిగించి మొక్కలు తెచ్చుకున్నారు. తదుపరి కుంభాభిషేక కార్యక్రమాన్నిపెద్ద ఎత్తున నిర్వహించారు.15 వందల మంది అయ్యప్పల భక్తులతో విగ్రహ ప్రతిష్టలు నిర్మించారు. ఈ విగ్రహ ప్రతిష్ట ని కల్లారా చూడడానికి మండల ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని



కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. తదుపరి పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# పారదర్శకంగా కుల గణన ఎంపీడీవో భవాని



**కోట మేజర్ న్యూస్** ఈనెల 27 నుంచి కుల గణనను పారదర్శకంగా నిర్వహించాలని పూర్తి వివరాలు నమోదు చేయాలని ఎంపీడీవో మారెళ్ళ భవాని కోరారు. గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో పంచాయితీ కార్యదర్శులు, సంక్షేమ సహాయకులు ,వీఆర్వోలు ,గ్రామ వాలంటీర్లుకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన విధంగా యాప్ లో వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేపట్టాలని తెలిపారు. వచ్చేనెల 4వ తేదీ వరకు సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి నయీామ్, వైయస్సార్ క్రాంతి పదం ఏపిఓ రత్నయ్య, మండల విద్యాశాఖ అధికారి మస్తానయ్య , ఎన్ఆర్ఈజీస్ పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

### పేదల పక్షపాతి సియం జగన్ : పోలంరెడ్డి



**పెళ్లకూరు మేజర్ న్యూస్** :ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపేదల సంక్షేమమే ధ్యేయంగా పథకాలు అమలుచేస్తూ పేదల పక్షపాతిగా చెరగని ముద్ర వేసుకున్నారని మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి తెలిపారు. మండలంలోని పుల్లూరు గ్రామ సచివాలయ పరిధిలో స్థానిక వైసీపీ నాయకులు బండి బాలు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి అను కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.సంక్షేమ పథకాల లబ్ధిని తెలిపే బోర్డు, వైఎస్సార్సీపీ జెండాను ఆవిష్కరించారు. గడప గడపకూ వెళ్లి సంక్షేమ పథకాలు,చేసిన అభివృద్ధిని వివరించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పుల్లూరు సచివాలయం పరిధిలో ఎంత మంది లబ్దిదారులకు ఎంతెంత లబ్ది చేకూరిందో ప్రజలకు వివరించారు.అనంతరం ఇలాంటి సంక్షేమం మళ్ళీ ప్రజలకు అందాలంటే మరోమారు జగన్ మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి చేసుకోవాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా, ఎంపిడిఓ సురేష్ బాబు, మండల కన్వీనర్ ఒబ్బు వెంకటరత్నం, జేసీస్ కన్వీనర్ కరుణం రఘు నాయుడు సర్పంచ్ లు చిందేపల్లి శ్రీనివాసులు రెడ్డి, చింతపూడి రాంబాబు నాయకులు మట్టిపాటి చెంగయ్య, అట్ల గోపాల్, సాగి జితేంద్ర, శ్రీపురం మునిరాజ, మస్తానయ్య, పరందాం నాయుడు, సచివాలయ సిబ్బంది వాలంటీర్స్ పాల్గొన్నారు.

### నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.......



**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్.....** నెల్లూరు రూరల్ 32వ డివిజన్ లో నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయం ను గురువారం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి లు ఘనంగా ప్రారంభించారు. ఈ డివిజన్లో ప్రజలకు ఎవరికైన కష్టం, బాధ మరియు ఆపద వస్తే తెలుదేశం పార్టీ నాయకులు మనకు అండగా ఉంటారు అనే భరోసా కల్పించాలని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకుసూచించారు.

ఈ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగిన తెలుగుదేశంపార్టీ, జనసేన కూటమి అధికారంలోకి వస్తుందని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు

చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే సంక్షేమం మరియు అభివృద్ధి రెండు జరుగుతాయని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ ప్రజలకు వివరించారు

ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంఛార్జీ మన్నేపల్లి రఘు, టీడీపీ నాయకులు శైలేంద్ర బాబు, తోట సునీల్, పట్నం అరుణమ్మ, గోపి, ఖాదర్ బాషా, జహీర్, గౌస్, షరీఫ్, రాము, శివ, ఫయాజ్, కరీమ్, జిలాని, అఫ్జల్, శ్రీకుమార్, తేజ, ఖాజావల్లి, అబ్దుల్ కలామ్, కామాక్షి, నసీమ్, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

## నూతన హెూటల్ ని ప్రారంభించిన కావ్య కృష్ణారెడ్డి.



**కావలి మేజర్ న్యూస్** :కావలి పట్టణంలో ప్రముఖ పారిశ్రామికవేత్త టిడిపి నాయకులు కావ్య కృష్ణారెడ్డి కావలి నెల్లూరు హైవే రోడ్డుదగ్గర గౌరవం లో శ్రీరుత్వ హెూటల్ ను నూతనంగా ప్రారంభించారు. అనంతరం కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఇక్కడ కు విచ్చేసిన ప్రయాణికులకు, ప్రజలకు మంచి రుచికరమైన ఆహారాన్ని అందించాలని, అన్ని సౌకర్యాలను ప్రజలకు అందించాలని హెూటల్ యాజమాన్యానికి తెలిపారు., మంచి ఉద్దేశంతో ప్రజలకు మంచి రుచికరమైన ఆహారాన్ని అందించాలని, రుచికరమైన వంటకాలతో అనుభవజ్ఞులైన మాస్టర్లతో నిర్మించడం జరిగిందని తెలిపారు.

### స్వల్పకాలిక వరి వంగడాల సాగుపై దృష్టి సారించాలి-ఏడి సుజాత.

**విడవలూరు మేజర్ న్యూస్.**రబి వరి సాగులో రైతులు స్వల్ప కాలిక వరి వంగడాలపై రైతులు దృష్టి సారించాలని కోవూరు వ్యవసాయ శాఖ ఏడి సుజాత అన్నారు మండలంలోని పార్లపల్లి ఆర్బికేలో గురువారం రైతులతో సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వల్ప కాలిక వరి వంగడాలైన కె ఎన్.ఎం- 1638, ఎం టి యు- 1010, ఎన్ ఎల్ ఆర్- 34449, ఆర్ ఎన్ ఆర్ 15048 వాటిని మాత్రమే వినియోగించాలని కోరారు వీటివల్ల నీటి వినియోగం తక్కువ అవుతుందని తెలిపారు అలాగే నారుమడుగు నుంచి కోత తుది దశకు వచ్చేవరకు రైతులు తప్పనిసరిగా నీటి యాజమాన్య పద్ధతులను పాటించాలని కోరారు. దీనివల్ల ఖర్చు కూడా తక్కువ అవుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య, నీటిపారుదల శాఖ అధికారి శంకరయ్య వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## ఏఎస్ పేట తహసిల్దారుగా లక్ష్మీ నరసింహ



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** ఏఎస్ పేట మండల తహసిల్దార్ గా పి.లక్ష్మీనరసింహం గురువారం బాధ్యతలు స్వీకరించారు. తొలుత ఆయన ఏఎస్ పేట లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన హజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్ రసూల్ వారి దర్గాను దర్శించుకున్నారు.దర్గా ఈవో మహమ్మద్ హుస్సేన్,నూతన తహసిల్దారును సాదరంగా ఆహ్వానించారు.అలాగే ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రెవిన్యూ పరంగా మండల ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని తెలిపారు.అలాగే రెవిన్యూ సిబ్బందికి సహకరించి తమ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ కు డిప్యూటీ తాహసిల్దార్ సతీష్ కుమార్,ఆర్ఐ.రవితేజ, వీఆర్వోలు,ఇతర రెవెన్యూ సిబ్బంది శాలువా పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తహసీల్దార్ రెవిన్యూ సిబ్బందితో మండల స్థితిగతులపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గతంలో ఏఎస్ పేటలో తహసిల్దారుగా పనిచేసి బదిలీపై వెళ్లి తిరిగి ఏఎస్పేటకు వచ్చినట్లు తెలిపారు.

## తహసిల్దార్ ను కలిసిన వైసీపీ నేతలు



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** ఏఎస్ పేట మండల నూతన బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ పి.లక్ష్మీనరసింహం,ను మండలంలోని పందిపాడు గ్రామ వైసిపి నేతలు అల్లంపాటి కొండారెడ్డి,యువ నాయకుడు పాల రమేష్ రెడ్డి, పెద్దబ్బీపురం వైసిపి నాయకులు సూర శ్రీనివాసులు రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి,శాలువా కప్పి పూలమాల వేసి సన్మానించారు.అలాగే తమ గ్రామ రెవెన్యూ సమస్యలను తహసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరారు. వీరితోపాటు ఆయా గ్రామ వీఆర్వోలు, ఎం హజరత్తయ్య, సాయి కిరణ్ పాల్గొన్నారు

## సబ్ రిజిస్ట్రార్ బాధ్యతల స్వీకరణ'



**ఉదయగిరి మేజర్ న్యూస్.** ఉదయగిరి సబ్ రిజిస్టార్ గా గురువారం విజయరాణి బాధ్యతలు స్వీకరించారు. అల్లూరు సబ్ రిజిస్టార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా ఉంటూ ఉదయగిరి ఇన్చార్జి సబ్ రిజిస్టార్గా విధులు నిర్వహిస్తున్న వంశీకృష్ణ యథాస్థానానికి వెళ్లారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్డు ప్రైమ్ ద్వారా సకాలంలో రిజిస్ట్రేషన్లు అయ్యేలా చర్యలు చేపట్టి క్రయవిక్రయదారులకు ఇబ్బందులేకుండా చూస్తామన్నారు.

# ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

### - విద్యార్థులకు బహుమతులు ప్రదానం

**కొండాపురం ,మేజర్ న్యూస్ ::** విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని మంచి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కొండాపురం గ్రామ సర్పంచ్ బద్దెపూడి మాచర్ల పేర్కొన్నారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం గ్రంథ పాలకులు జ్యోతి కొండయ్య ఆధ్వర్యంలో గురువారం నాడు స్థానిక గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హైస్కూల్ ఉపాధ్యాయుడు రమణయ్య మాట్లాడుతూ గొప్ప మేధావులంతా పుస్తక పఠనం కలిగినవారేనని తెలిపారు. ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడా గొప్ప పుస్తక ప్రియులని పేర్కొన్నారు. విద్యార్థులు పుస్తక పఠనన్నిహాఅలవాటుగా చేసుకోవాలని సూచించారు.నవంబర్ 14 నుంచి జరిగిన ఈ వారోత్సవాల్లో పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం, డ్రాయింగ్,

పోటీలలో గెలుపొందిన విజేతలకు గ్రంథ పాలకులు బహుమతులు



అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాల్యాద్రి, గౌరీ శంకర్, విజయ భాస్కర్, వాసు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్తులతో పోలీసుల ముఖాముఖి

**ఉదయగిరి మేజర్ న్యూస్.** మండలంలోని దుర్గంపల్లి గ్రామస్తులతో సి ఐ వేల్పుల గిరిబాబు, ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డిలు ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వారంలో రెండు రోజులు సర్కిల్ పరిధిలోని గ్రామాల్లో పర్యటించడం జరుగుతుందన్నారు. ఆ గ్రామంలో ప్రజల సమస్యలు తెలుసుకోని పరిష్కారానికి చొరవ చూపడంతోపాటు గ్రామ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు తినబండరాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# తమిళనాడు బోట్ల అక్రమ చొరవబాటు నివారణకు చర్యలు.

### - ఆప్కాబ్ చైర్మన్ అనిల్ బాబు.

**విడవలూరు మేజర్ న్యూస్.** ప్రతి సంవత్సరం మన తీర ప్రాంతంలోకి అక్రమంగా చొరబడుతున్న తమిళనాడు బోట్ల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆప్కాబ్ చైర్మన్ కొండూరు అనిల్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుంచి మన తీర ప్రాంత మత్స్యకారులు మత్స్య సంపదను పట్టే సమయంలో తమిళనాడుకు చెందిన నాగపట్నం తదితర ప్రాంతాలకు చెందిన మత్స్యకారులు మన తీర ప్రాంతంలో అక్రమంగా చొరబడి మన మత్స్య సంపదను తీసుకెళ్లి పోతున్నారని ఆవేదన చెందారు ఆ సమయంలో మన మెరైన్ పోలీసులతోపాటు మత్స్యకారులు అడ్డుకుంటున్నప్పటికీ వారిపై తమిళనాడు మత్స్యకారులు దాడులు చేసిన



సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు అలాంటి సమయంలో తమిళనాడుకు చెందిన మత్స్యకారులు అడ్డుకునేందుకు మన మెరైన్ పోలీసుల వద్ద సరైన బోట్లు లేకపోవడంతో వారిని అదుపు చేయలేకపోతున్నామని తెలిపారు దీనిపై ఇప్పటికే మత్స్య శాఖ మంత్రి అప్పలరాజు కమిషనర్ కన్నబాబు తదితర వారితో మాట్లాడి మెరైన్ పోలీసులకు ఒక బోటును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు ప్రస్తుతం ఈ బోటు జువ్వలదిన్నె లోని ఫిషింగ్ ఆర్బర్ వద్ద ఉందని ఇకపై తమిళనాడుకు చెందిన మత్స్యకారులు మన ప్రాంతంలో చొరబడి మన మధ్య సంపదను తీసుకెళ్లే సమయంలో వారిని అదుపు చేసేందుకు అవకాశం ఉంటుందని ఎందుకు సహకరించిన మంత్రికి మత్స్యశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు

# పోలంరెడ్డి పరామర్శ.



**కొడవలూరు మేజర్ న్యూస్ .** మండలంలోని రేగడిచేలిక పంచాయితీ లో టీడీపీ నాయకుడు బక్కముంతల సుబ్బయ్య మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పోలవరం రెడ్డి శ్రీనివాసరెడ్డి సుబ్బయ్య కుమారులను పరామర్శించారు. ఈయన వెంట మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు

## అంగన్వాడి భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రామిరెడ్డి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి స్థానిక మున్సిపల్ ఆరో వార్డులు గిరిజన కాలనీలో గురువారం అంగన్వాడి పాఠశాలను కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. అంగన్వాడి పాఠశాల భవనాలను అద్దెలో నిర్వహిస్తున్నందున రాష్ట్ర ప్రభుత్వం నూతన భవనాన్ని ఏర్పాటు చేసి బిల్డింగ్ పూర్తయిన సందర్భంగా ప్రారంభించారు. అంగన్వాడీలో పిల్లలకు పౌష్టికాహారం సుఖంగా అందుతున్నాయా లేదా అని అక్కడ పిల్లల తల్లిదండ్రులు లను అడిగి ఎమ్మెల్యే తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు జెనిగర్ల మహేంద్ర యాదవ్ వైసీపీ నాయకులు కార్యకర్తలు అంగన్వాడి పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో అవినీతి రహిత పాలన.

## కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి.

**కొడవలూరు మేజర్ న్యూస్.** రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అవినీతి రహిత పాలన సాగుతుందని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని దామేగుంటలో గురువారం జగనే ఎందుకు కావాలనే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 2.25 లక్షల కోట్లతో 33 పథకాలను పార్టీలకు కులాలకు మతాలకు అతీతంగా అందజేయటం జరిగిందన్నారు ఈ నాలుగున్నర సంవత్సరంలో అర్హులైన ప్రతి ఒక్కరికి అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు . ఇందులో భాగంగా దామేగుంట గ్రామంలో 9 కోట్ల 38 లక్షల రూపాయల వరకు అర్హులైన వారికి సంక్షేమ పథకాలు ద్వారా లబ్ధి చేకూరిందని తెలిపారు. అనంతరం సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించి వైయస్సార్సీపి జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు ,జడ్పిటిసి సరోజనమ్మ



,ఎంపీపీ గాలిజ్యోతి, సర్పంచ్ చిమటా హరిత , వైసిపి మండల కన్వీనర్ గంధం వెంకట శేషయ్య ,నాయకులు మల్లికార్జున మండల స్థాయి నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మత్స్యకారులకు అండగా: జనసేనని




**నెల్లూరు మేజర్ న్యూస్** వైజాగ్ హార్బర్ అగ్ని ప్రమాద బాధిత మత్స్యకారుల కు అండగా రూ50 వేల రూపాయల విరాళం నెల్లూరు జనసేన పార్టీ నుంచి వైజాగ్ హర్బర్ లో అగ్నిప్రమాద బాదిత మత్స్యకారులకు అండగా పవన్ కళ్యాణ్ నిలబడ్డారు అంటూ నెల్లూరు సిటీ గాంధీ బొమ్మ సెంటర్ నుంచి అంబేద్కర్ బొమ్మ వరకు జనసేన పార్టీ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైజాగ్ హార్బర్ లో అగ్ని ప్రమాదం జరిగి మూడు రోజులు గడుస్తున్నా సీఎం గారు వచ్చి తమని ఆదుకోవాలని భాదితులు ధర్నా చేసినా లెక్కచేయని వైనం అదే తమ నాయకుల పెళ్లిళ్లకి ఫంక్షన్లకు మాత్రం ఎంత దూరమైనా అటెండ్ అవుతున్నారు మూడు రోజులు గడుస్తున్నా అగ్ని ప్రమాద బాధితులకు తక్షణ పరిహారం అందజేస్తే చర్యలేవి వైసిపీ ప్రభుత్వం తీసుకోలేదు వైజాగ్ ప్రమాదం తెలుసుకోగానే మా జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్ జనసైనికులకు సమాచారం అందించి వాళ్ళకి సహయం అందించాల్సిందిగా పిలుపునిచ్చారు గంటల వ్యవధిలోనే ప్రత్యక్షంగా కలసి పవన్ కళ్యాణ్ కలిసి 60 కుటుంబాలకు తక్షణ సహాయం కింద 50 వేల రూపాయలు సొంత సంపాదన నుంచి ఇస్తున్నారని ప్రకటించారు పెద్ద సముద్రతీరం గల రాష్టలలో మనదీ ఒకటి ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుంచి జెట్టీలు హార్బర్లు పెట్టిస్తాం మత్స్యకారులని అభివృద్ధి పరుస్తామని మాటలకే పరిమితం అయింది కానీ ఎక్కడ కూడా వాటి నిర్మాణానికి నోచుకోలేదు పొరుగు రాష్టలైన కేరళ గుజరాత్ ప్రాంతంలో ప్రతి 30 కిలో మీటర్లకు జట్టి హార్బర్లు ఏర్పాటు చేయటం వలన మత్స్యకారులు అభివృద్ధి బాటలో ఉన్నారు ఎక్కడ మాత్రం రాష్ట్రంలోని చెరువులు రిజర్వాయర్లు మత్స్యకార సొసైటీలకు కాకుండా బహిరంగ వేలం వేసేలా జీవో 271 తెచ్చి మత్స్యకారులు పొట్టగొడుతున్నారు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫిష్ ఆంధ్ర ఏమైంది ఆక్వా రైతులకు విద్యుత్ కు వేట బోట్ల డీజిల్ సబ్సిడీలు ఎక్కడ నష్టపోయిన మత్సకారులకు బోటు కు కనీసం 50 లక్షలు ఇవ్వాల్సి ఉండగా దీపావళి ఆఫర్ 20% ప్రకటించారు నిన్న అనంతపురంలోని మత్స్యకారల సహకార సంఘాలు ఎన్నికలు జరపకుండా ఏకంగా ఎన్నికలే రద్దు చేశారు జనసేన పార్టీ నెల్లూరు జిల్లా తరపున కూడా బాధితులకు మా వంతు సహాయంగా నిలుస్తాం జనసేన పార్టీ సిటీకి నిర్దేసుకుని గా నియమించబడిన వేములపాటి అజయ్ గారికి శుభాకాంక్షలు ఆయన ఆధ్వర్యంలో నెల్లూరు సిటీలో జనసేన పార్టీని బలోపేతం చేసే దిశగా ముందుకు సాగుతాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,అధికార ప్రతినిధి కారంపూడి కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు రాష్ట్ర చిరంజీవి యువత ఉపాధ్యక్షులు ఏటూరి రవి,జనసేన నాయకులు గుడి హరిరెడ్డి,ప్రశాంత్ గౌడ్,కాపు సంక్షేమ సేన జిల్లా అధ్యక్షుడు సుధా మాధవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి సందీప్,కావలి ఇన్చార్జి శ్రీధర్, వీర మహిళ నాగరత్నం,రేణుక, కొప్పోలు లక్ష్మి,బన్నీ,వర,అమీన్, ఖలీల్,హేమచంద్ర యాదవ్,మౌనిష్, కేశవ,వర్షన్,బాలు,సాయి కాశిఫ్,షారు, తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర అభివృద్ధి. సంక్షేమం జగనన్నతోనే సాధ్యం

## వైసీపీ మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి

## వైసిపి జిల్లా కార్యదర్శి ఒట్టూరు కిషోర్ యాదవ్

**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** రాష్ట్ర ప్రజల సంక్షేమం,అభివృద్ధే ధ్యేయంగా విద్య,ఆరోగ్యం, సంక్షేమ పథకాలతో పేదల ఉజ్వల భవిష్యత్తే లక్ష్యంగా ఇచ్చిన హామీలను అమలు చేసి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళుతూ, బాధ్యతాయుతంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపనిచేస్తున్నారని నాయుడుపేట మండల వైసీపీ కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి,తిరుపతి జిల్లా వైసీపీ కార్యదర్శి ఒట్టూరు కిషోర్ యాదవ్ లు అన్నారు. గురువారం నాయుడుపేట మండలం పుదూరు సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీలను అక్కున చేర్చుకుని వారి అభ్యున్నతికి చిత్తశుద్ధితో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారన్నారు.బడుగు, బలహీన వర్గాలను ఓటుబ్యాంకు రాజకీయాలకు పరిమితం చేసిన చంద్రబాబు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి బడుగు,బలహీన వర్గాలను విస్మరించారని విమర్శించారు.సామాజిక సాధికారతే ధ్యేయంగా అన్ని వర్గాలకు న్యాయం చేసి, రాజకీయ నిర్ణయాత్మక శక్తిగా బడుగులకు అవకాశం కల్పించి,రెండేళ్ల కోవిడ్ సంక్షోభాన్ని అధిగమించి, ఆర్థికంగా,ఆరోగ్యంగా భద్రతను,నమ్మకాన్ని కల్పించి మైనారిటీల అభివృద్ధికి కట్టుబడి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి



పనిచేస్తున్నారన్నారు.నాడు%--% నేడుతో విద్యారంగంలో,సురక్ష ద్వారా వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి 96 శాతం కుటుంబాలకు ఆరోగ్యశ్రీ పథకం అమలు చేస్తూ,అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి పార్టీలకతీతంగా జగనన్న అమ్మ ఒడి,వసతి దీవెన,విద్యాదీవెన,వైఎస్సార్ రైతు భరోసా,సున్నావడ్డీ,ఉచిత పంటల బీమా,ఫించన్ కానుక, చేయూత,ఆసరా,నేతన్న నేస్తం, జగనన్న చేదోడు,కళ్యాణమస్తు, షాదీతోఫా,జగనన్న తోడు పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత వైకాపా ప్రభుత్వానిదేనని వివరించారు. అంతకుముందు వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి,నివాళులర్పించి,పార్టీ జెండాను ఆవిష్కరించి,గడప గడపకు వెళ్లి,ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ, సంక్షేమ పథకాల అమలు, ప్రభుత్వ కార్యక్రమాలను వివరించారు.2024 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పుదూరు సర్పంచ్ సుమతి, వైస్ సర్పంచ్ పిల్లాసి మణి, వైసిపి నాయకులు ఓసూరు అల్లెయ్య, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రామిరెడ్డి.




**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో గురువారం స్థానిక మున్సిపల్ ఆరో వార్డులో గడపగడప మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ఆరో వార్డు వైసిపి నాయకులతో కలిసి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ప్రతి గృహానికి వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మకమైన సంక్షేమ పథకాలను వివరించారు. రాష్ట్రం సంక్షేమ పథకాలు మరల అందాల అన్న జగన్మోహన్ రెడ్డికి ఓటేసిఆయన చేసిన సంక్షేమ కార్యక్రమాలు గుర్తుపెట్టుకొని మరలా ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనకుఎంతైనా ఉందని తెలిపారు. కావలి పట్టణంలో ప్రతి వార్డులో గడపగడపకు కార్యక్రమానికి మహిళలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని బ్రహ్మరథం పడుతున్నారని ఆయన తెలిపారు. మరలా రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని, అభివృద్ధి చేయాలన్న ఆయనకు ఆయనే సాటి అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలోజెనిగర్ల మహేంద్ర యాదవ్ వార్డ్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాల కోసం జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోండి

## - జిల్లా కలెక్టర్ హరి నారాయణన్



**నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్ )** రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు కేటాయించే ఇళ్ల స్థలాల కోసం ఆన్లైన్ దరఖాస్తుకు ఈ రోజు నుండి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమయిందని జిల్లా కలెక్టర్ యం హరి నారాయణన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లాలోని వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తూ, ప్రస్తుత సంవత్సరానికి అక్రిడిటేషన్ కలిగిన అర్హులైన జర్నలిస్టులకు హౌసింగ్ స్కీమ్ క్రింద ఇంటి స్థలాలను అందించేందుకు ప్రభుత్వం జీవో నెంబర్ 535 ద్వారా వీలు కల్పించిందని, అర్హులైన జర్నలిస్టులు ఇళ్ల స్థలాల మంజూరు కోసం తమ వివరాలను http://ipr.ap.gov.in వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలన్నారు. 45 రోజుల్లోగా (2024 జనవరి 6వ తేదీ వరకు) పైన తెలియజేసిన వెబ్సైట్ లో జర్నలిస్టులు సంబంధిత వివరాలతో ఆన్లైన్ లో తమ దరఖాస్తును సమర్పించాలన్నారు. అక్రిడిటేటెడ్ జర్నలిస్టులకు కేటాయిస్తున్న ఇళ్ల స్థలం విలువలో 60 శాతం ప్రభుత్వం, 40 శాతం జర్నలిస్టులు చెల్లించాలని ఆయన తెలిపారు. అర్హులైన అక్రిడిటేటెడ్ జర్నలిస్టులందరూ నిర్ణీత గడువులోగా ఆన్లైన్ లో తమ దరఖాస్తులను నమోదు చేసుకోవాలని, ప్రభుత్వం జర్నలిస్టుల సేవలను గుర్తించి ఇస్తున్న ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు